# సూర్య




నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

మంగళవారం 26 నవంబరు 2024

## కలెక్టరేట్ మొదటి అంతస్తులోని సిపిఓ కార్యాలయంలో అగ్నిప్రమాదం



- సిపిఓ కార్యాలయాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు.
- అగ్ని ప్రమాదంపై విచారణకు పోలీసులను ఆదేశించిన కలెక్టర్.
- కలెక్టరేట్ లోని అన్ని శాఖల కార్యాలయాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలను తనిఖీ చేయాలని ఆదేశం.

మిగతా 4లో

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్



ప్రజావాణి కార్యక్రమానికి 34 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 4లో

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వేగం పెంచాలి

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు ను పరిశీలించిన హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్




మిగతా 6లో

## కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

- దర్గాగా ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వెంచర్ కు రోడ్డు నిర్మాణ పనులు

-ఆందోళన వ్యక్తం చేస్తున్న జిన్నారం గ్రామస్తులు




మిగతా 5లో

## గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తనిఖీ చేసిన రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి



మిగతా 5లో


సూర్య

www.suryaa.com

**విలేకరులు కావలెను**

ఈ క్రింది జోన్‌లలో పనిచేయుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.

**కావలసిన సెంటర్లు**

సిద్దిపేట, అర్బన్, నారాయణ్‌రావు పేట, తొగుట, రాయపోల్, దౌల్తాబాద్, జగదేవ్ పూర్, ములుగు, వర్గల్, దూళ్మిట్ట, అక్కెన్నపేట, హుస్నాబాద్

ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన ఫోన్ నెం.

8985995471/9949922815

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## పేదవారంటే లెక్కలేని ప్రభుత్వాలు




సిద్దిపేట:మేజర్ న్యూస్: ప్రజలకి విద్య,వైద్యం,ఉపాధి, భూమి,ఇంటి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది ప్రజలకు ప్రధానంగా ఐదు సమస్యలున్నాయని పేద ప్రజలు ఆ సమస్యల సుడి గుండాల నుంచి బయటపడాలంటే రాష్ట్ర ప్రభుత్వమే పేద ప్రజలకు విద్య,వైద్యం,ఉపాధి,ఇల్లు, భూమి అందించాలని ప్రభుత్వం ముందు ఈ ఐదు డిమాండ్లను ఉంచుతున్నట్లు తెలిపారు.ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని,ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రిని నిర్మించాలని,ప్రజలందరికీ ఉపాధిని కల్పించాలని,అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం ఉన్న ఎకరం భూమిని ఇవ్వాలని,అర్హులైన వారందరికీ రెండు వందల గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి అందించాలని డిమాండ్ చేశారు.ఈ ఐదు పథకాలకు మహాత్మ ఫూలే,అంబేద్కర్,సాహు మహారాజ్,కాన్షీరామ్ లాంటి మహనీయుల పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసినప్పుడు మాత్రమే పేద ప్రజల జీవితాల్లో మార్పు ఉంటుందని ఆ దిశగా ప్రభుత్వం పని చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవిబాబు,రాష్ట్ర కమిటీ సభ్యులు జ్యోతి,జిల్లా ఉపాధ్యక్షులు చందు,నాయకులు వేముల ప్రసన్న,డిబి రాజు,జుర్రు సుధాకర్ యాదవ్,వద్దిరాల సతీష్,మహంకాళి సురేష్,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా ప్రజా సంకల్ప దీక్ష

**: జేఏసీ అధికార ప్రతినిధి అందె అశోక**

**ఆకునూరు లో జేఏసీ కరపత్రాలు ఆవిష్కరణ, విస్తృతంగా ప్రచారం**



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనే ఏకైక లక్ష్యంగా ప్రజా సంకల్ప దీక్ష చేస్తున్నట్లు జేఏసీ అధికార ప్రతినిధి అందె అశోక్, జేఏసీ కన్వీనర్ వెలుగల రఘువీర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ అందె నాని, జేఏసీ గ్రామ కో కన్వీనర్ ఆకుల రాజు గౌడ్ లు తెలిపారు. సోమవారం ఆకునూరు గ్రామంలో దీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అస్తిత్వాన్ని కోల్పోయిన చేర్యాలకు పూర్వ వైభవం తీసుకురావడం కోసం చేర్యాల పాత నియోజకవర్గం పునరుద్ధరణ, రెవెన్యూ డివిజన్ సాధనే ఏకైక లక్ష్యంగా ఈనెల 30వ తేదీన ప్రజా సంకల్ప దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామాల నుండి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, ప్రతీ ఇంటి నుంచి ఒకరు హాజరై ఆకాంక్షను తెలియజేస్తూ దీక్షను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జంబుల వెంకటరెడ్డి, మండేపల్లి సమ్మయ్య, రణం శ్రీకాంత్, సుర సంపత్, అమరగొండ మల్లేష్, కడుదూరి వీరయ్య, మెంటే ఉపేందర్, సుంకరి వీరయ్య, శిగుళ్ల బాలరాజు, గాజుల సత్యం, గూడ లింగం, పెద్దముత్తని చంద్రం, బోయిని రాజు, కడారి కనకయ్య,కడారి నరేష్ , కోయినేని శంకరయ్య, తాటికొండ రాజయ్య, సిరిగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కానిస్టేబుల్ నవీన్ కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్



దుబ్బాక ( ఆర్ సి) సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామానికి చెందిన పెంబర్తి కిషన్ తమ్ముడు పెంబర్తి నవీన్ పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ విధులు నిర్వహించి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్. వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. కార్తీక గౌడ్ తో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వడ్ల యాదగిరి,సీనియర్ నాయకులు సంఘం స్వామి,చంద్రం,బొడ్డు మహేష్,నిమ్మ అనిల్,కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిపూర్ గ్రామంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సిద్దిపేట ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం



దుబ్బాక (ఆర్ సి) సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా పశుసంవర్ధక శాఖ సిద్దిపేట ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 28 పశువులకు చూడి పరీక్షలు,గర్భ కోష వ్యాధుల నివారణ చికిత్సలు,35 పశువులకు నట్టల నివారణ మందులు,టీకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ నిహారిక,పశువైద్యులు డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ మౌనిక,దుబ్బాక ఎంపీడీవో,గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండి సత్తార్, గోపాలమిత్ర బాబు,పసంవర్ధక శాఖ సిబ్బంది శంకర్ రైతులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం మ్యాకల కనకయ్య ముదిరాజ్



మర్కుక్ న్యూస్: మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో గత వారం రోజుల క్రితం నరిగే సత్తయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు నరిగే కరుణాకర్ నరిగే కనకయ్య నరిగే మల్లేశం మహేష్ వున్నారు.

### మాజీ ఎమ్మెల్యే డి.రామచంద్రారెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



దుబ్బాక ( అర్ సి) మేజర్ న్యూస్: కొండపాక వాస్తవ్యులు అప్పటి దొమ్మాట (ప్రస్తుతం దుబ్బాక) నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తం చేశారు. వారి రాజకీయ విద్య బుద్దులు,రాజకీయ వోణమల నేర్పినటువంటి గొప్ప వక్త ఆయన. చూపిన మార్గం వెలకట్టలేనిది,తీర్చుకోలేని ఋణం.ఆయన1983-88 లో అప్పటి దొమ్మాట నియోజకవర్గం ఎమ్మెల్యే గా ఎంతో నిబద్ధతతో ప్రజా సేవలో ఉన్నారని,తన సేవలు నేటి తరం రాజకీయ నాయకులకు ఎంతో స్ఫూర్తి అని కొనియాడారు,ఎమ్మెల్యే అయినా తన తుది శ్వాస వరకు సాధారణ జీవితాన్ని గడిపారని ప్రజా సేవకు పరితపించారని.తన సేవలు నియోజకవర్గ ప్రజల్లో చిరస్తాయిగానిలుస్తాయన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేసుకురాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## అంగన్వాడి సేవలు భేష్



కొండాపూర్ మేజర్ న్యూస్బీ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో పర్యటనలో భాగంగా సోమవారం పోస్ట్ ఆఫీస్ అంగన్వాడి సెంటర్ లలో ట్రైనీ కలెక్టర్లు పర్యటించారు పాఠశాల స్థితిగతులు అంగన్వాడి సెంటర్ లో పిల్లలతో మాటామంతి సెంటర్లలో అందిస్తున్న సేవల గురించి పిల్లలకు అందిస్తున్న ఆహారం మరియు సెంటర్లలో ఆటపాటలు ఏ విధంగా జరుగుతున్నాయని ఆరా తీశారు అంగన్వాడి సెంటర్లలో నిర్వహించే కార్యక్రమాలు బాగున్నాయని కితాబ్ ఇచ్చారు మహిళా సంఘాల ద్వారా లోన్లు తీసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి వారు చేసే పనులను స్వయంగా పరిశీలించారు ఇస్తరాకులు తయారు చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్లు సచిన్ చౌబే దీక్ష నిఖిల్ భరద్వాజ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విమల డాక్టర్ సుకీర్తన ఏఎన్ఎం సుమతి పంచాయతీ కార్యదర్శులు కటకం శ్రీనివాస్ రజిని మంజుల ప్రమీల ప్రసన్న అంగన్వాడి టీచర్లు మంజుల మంగమ్మ వివోలు ఆశాలు గ్రామస్తులు పాల్గొన్నారు

### వివిధ అంశాలపై ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య




చేర్యాల మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశానికి మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య మాట్లాడుతూ అపార్ నిర్దేశించిన 100 రోజుల్లోపు పూర్తి చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, న్యాస్ కు సంబంధించి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ ఫలితాలు ఆధారంగా ఏ బి సి గ్రూపులుగా విడదీయాలని, ఈ గ్రూపు వారికి ప్రత్యేక బోధన నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం గూర్చి మాట్లాడుతూ వంటశాల, వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచాలని ఆహార పదార్థాలను నీటుగా ఉంచాలని వారానికి మూడుసార్లు కోడిగుడ్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను అందజేసిన

**- బిజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ఏలుముల దేవరాజు - పేద ప్రజల అభ్యున్నతే బిజేపీ లక్ష్యం - పేదలకు అండగా ఎంపీ మాదవనేని రఘునందన్ రావు - కాంగ్రెస్ కళ్ల బొల్లి మాటలు నమ్మరాదు**



మిరుదొడ్డి,మేజర్ న్యూస్: పేదల సంక్షేమం కోసం ఎంపీ రఘునందన్ రావు కృషి చేస్తున్నట్లు బి జె పీ మండల పార్టీ అధ్యక్షుడు ఏలుముల దేవరాజు అన్నారు. మండల కేంద్రంలోని సీతారామస్వామి దేవాలయంలో సోమవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మండల కేంద్రము తో పాటు మండల పరిధిలోని చెప్యాల, కాసులబాద్, అందే, ఆరేపల్లి గ్రామాలకు చెందిన 10 మంది బాధితులకు సుమారు ఒక లక్ష 30 వేల (130,000) రూపాయల చెక్కులు మంజూరు కావడం జరిగిందని అందులో బాగంగా మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన ఎగుర్ల అనిత 18000 దుబ్బరాజోళ్ళ వసంత 12000, చీమల రాజవ్వ 13500, బొందుగుల రాములు 12000 వేల రూపాయల చెక్కులను వారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదప్రజల అభివృద్ధి కోసం బి జె పి పార్టీ కృషి చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడు ఎంపీ రఘునందన్ రావు ముందుంటాడనీ అన్నారు. కళ్ళ బొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మేతలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, టెలికాం బోర్డ్ మెంబర్ మొగుల్ల మల్లేశం నాయకులు రమేష్, ఏళ్ళం, భాను,రాములు, కర్ణకర్,శంకర్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట : మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



అమీన్ పూర్ మేజర్ న్యూస్...మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. సోమవారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో లక్ష యాభై వేల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడంతో పాటు, మార్కెటింగ్ సౌకర్యం అందిస్తోందని తెలిపారు. ఈ సదవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరు మత్స్య సహకార సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చేప పిల్లలతో మత్స్య సంపద అభివృద్ధి చెందడంతో పాటు మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ,కొల్లూరి చంద్రకళ గోపాల్,కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యునుస్, నర్సింగ్ రావు ఫిషరీస్ ఏడి సంగారెడ్డి,మస్త్య సహకార సంఘం అధ్యక్షులు కొల్లూరి యాదగిరి,సీనియర్ నాయకులు,గజ్జల కృష్ణ,మనే రవీందర్,యెర్రోల సీతయ్య,రత్నాల యాదయ్య,రత్నాల దశరథ్,గజ్జల వీరయ్య,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

### మానసిక ఆరోగ్యానికి ధ్యానం, వ్యాయామం అవసరం

## గీతం అధ్యాపకులకు సూచించిన మానసిక ఆరోగ్య శిక్షకుడు రాహుల్ మండల్



పటాన్ చెరు మేజర్ న్యూస్...మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం ధ్యానం, శారీరక వ్యాయామం, సామాజిక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడంతో పాటు జీవన సమతుల్యతను కొనసాగించాలని.. తద్వారా సానుకూల దృక్పథంతో ముందుకు సాగిపోవచ్చని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ మానసిక ఆరోగ్య శిక్షకుడు రాహుల్ మండల్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెంటార్లకు 'అవగాహన ద్వారా సాధికారత %-% మానసిక ఆరోగ్య ప్రథమ చికిత్స శిక్షణ' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. మానసిక ఆరోగ్యంపై అవగాహనను కల్పిస్తూనే, దాని బహుముఖ స్వభావాన్ని రాహుల్ ఆవిష్కరించారు. ఇది మన మనస్సు యొక్క కలయికగా ఆయన అభివర్ణిస్తూ, ఇందులో ఆలోచనలు, భావాలు, సామాజిక స్వభావాలు ఉంటాయన్నారు. ఇంటెలిజెన్స్ కోషెంట్ (ఐక్యూ), ఎమోషనల్ కోషెంట్ (ఈక్యూ), సోషల్ కోషెంట్ (ఎస్ క్యూ)ల గురించి వివరిస్తూ, వర్తమాన సమాజంలో ఈక్యూ, ఎస్ క్యూలకు పెరుగుతున్న ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. ఈ ఫ్రేమ్ వర్క్ ల ప్రకారం మానసిక ఆరోగ్యం అంటే ఏమిటో మనం అర్థం చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఆరోగ్య సవాళ్లను గుర్తించడానికి, ప్రతిస్పందించడానికి తగిన నైపుణ్యాలు సమకూర్చుకునేలా అధ్యాపకులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా రాహుల్ ఉపన్యసించారు. మానసిక కుంగుబాటుకు సంబంధించిన సంకేతాలు, లక్షణాలను గుర్తించడంలో అధ్యాపకులు అప్రమత్తంగా ఉండాలని, తగిన విధంగా స్పందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. గీతం ప్రాంగణం లోపల, వెలుపల ఉన్న సహాయక సేవలను విద్యార్థులకు ఎలా సూచించాలో తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. శారీరక, విద్యా, ప్రవర్తన, భద్రత, అత్యవసర సంకేతాలతో సహా విద్యార్థి బాధపడుతున్నట్టు సూచించే కీలక సూచికలను రాహుల్ మండల్ వివరించారు. అధ్యాపకుల కోసం ఆయన ఆచరణాత్మక కార్యాచరణ ప్రణాళికను అందించారు. విద్యార్థులతో కలగలుపుగా ఉండాలని, ముందే ఓ అభిప్రాయానికి వచ్చినట్టు కాకుండా సంభాషణలను ప్రారంభించాలని, స్వీయ-హాని లేదా ఆత్మహత్య ప్రమాదాన్ని అంచనా వేయాలని, అవసరమైనప్పుడు వృత్తిపరమైన సాయం పొందాలని విద్యార్థులను ప్రోత్సహించాలని అధ్యాపకులకు సూచించారు. ఆచరణాత్మక వ్యూహాలతో పాటు, విద్యార్థులు, అధ్యాపకులు.. ఇద్దరికీ స్వీయ-సంరక్షణ, క్షేమం అభ్యాసాల ప్రాముఖ్యతను కూడా రాహుల్ వివరించారు.

## నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు

### బాధితతునికి సి ఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన కాంగ్రెస్ నాయకులు

దుబ్బాక ( ఆర్ సి) సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని ఆకార గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం అవధూత నాగరాజంకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆకార గ్రామ కాంగ్రెస్ నాయకులు గరిగే అనిల్. ఫిషరీస్ మెన్ దుబ్బాక మండల అధ్యక్షులు మెట్ల సంజీవ్. దుబ్బాక మండల జనరల్ సెక్రెటరీ దుద్దెడ రవి. గ్రామ అధ్యక్షుడు కందునూరు మహేష్. కొలిపాక నరేష్ కిషోర్ రాకేష్ సాయి కలసి బాదితునికి సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కను అందజేశారు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




**రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ హాకీ పోటీలకు హబ్సిపూర్ గురుకుల విద్యార్థి ఎంపిక**

## గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి



దుబ్బాక (ఆర్ సి) సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ గురుకుల పాఠశాల విద్యార్థి మితిల్. గత నెల సంగారెడ్డి లో జిల్లా స్థాయిలో జరిగిన ఎంపిక పోటీలో పాఠశాల నుండి 9వ తరగతి విద్యార్థి మితిల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని. ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి తెలిపారు. హాకీ అండర్ 14 విభాగంలో 9వ తరగతి విద్యార్థి మితిల్ ఎంపికయ్యాడని. ఎంపికైన విద్యార్థి 68వ రాష్ట్ర స్థాయి పోటీలో ఈ నెల 28నుండి30 వరకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో జరిగే రాష్ట్ర హాకీ పోటీ లో పాల్గొంటాడని పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి అన్నారు. ఎంపికైన విద్యార్థిని. వైస్ ప్రిన్సిపాల్ బాగ్యమ్మ ఉపాధ్యాయ బృందం పీఈటి తరుణ్ రాజ్ అభినందించారు.

## వరి కొయ్యలు కాల్చడం ద్వారా భూసారం తగ్గుతుంది

### వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ రాజు



మద్దూర్/మేజర్ న్యూస్ : వరి కొయ్యలు కాల్చడం ద్వారా భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతాయని మద్దూరు వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓ రాజు అన్నారు. సోమవారం మద్దూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో వరి కొయ్యలు కాల్చడం ద్వారా జరిగే నష్టాలపై ఏఈఓ రాజు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చడం ద్వారా భూమికి పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు మిత్ర పరుగులు చనిపోతాయని వాతావరణం కాలుష్యం జరిగి పర్యావరణ నష్టం ప్రాణం నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. వరి కొయ్యలు కాల్చకపోవడంతో కొయ్యలు కుళ్ళింపజేసి పంటలకు సేంద్రియ ఎరువుగా మారి భూసారం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అఖిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ నూతన భవన గృహప్రవేశ కార్యక్రమం

## పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఇస్మాల్ ఖాన్ పేట గ్రామంలోని ముదిరాజ్ సంఘం కందిగోని పాండి నెంబర్ 1 వారు నిర్మించినటువంటి నూతన భవన నిర్మాణ మరియు పూజా కార్యక్రమ మహోత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మరియు సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని భవనాన్ని ప్రారంభించి, పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పిట్టల రమేష్, మండల కన్వీనర్ గౌడిచెర్ల యాదయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వడిగెపల్లి నాగరాజు, కార్యదర్శి ప్రభు, కోశాధికారి నీరుడి వెంకటేశం, సంఘ పెద్దలు గోనెరఘు, సత్తయ్య, వడిగేపల్లి యాదయ్య, నాగరాజు, బక్క యాదగిరి, వడ్ల పుష్పమ్మ, జనార్ధన్, సత్యనారాయణ, శ్రీనివాస్, ఆరూర్ అంజన్న మొదలగు వారు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ మొదటి అంతస్తులోని సిపిఓ కార్యాలయంలో అగ్నిప్రమాదం

● సిపివో కార్యాలయాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు. ● అగ్ని ప్రమాదంపై విచారణకు పోలీసులను ఆదేశించిన కలెక్టర్. ● కలెక్టరేట్ లోని అన్ని శాఖల కార్యాలయాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలను తనిఖీ చేయాలని ఆదేశం.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో ఉన్న సిపిఓ కార్యాలయంలో సోమవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అగ్ని ప్రమాదం జరిగిన సిపిఓ కార్యాలయాన్ని సోమవారం పరిశీలించారు. అగ్ని ప్రమాదం వివరాలను సంబంధిత శాఖ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు.అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు వివరించారు.అయితే, ప్రమాదం కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ, ఈ అగ్ని ప్రమాదం ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ట్రాన్స్కో, అగ్నిమాపక శాఖ ను ఆదేశించారు.ఘటనలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి, అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఘటనకు సంబంధించి అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను సేకరించి, ప్రమాదం వెనుక ఉన్న కారణాలను ఖచ్చితంగా నిర్ధారించాలని అగ్నిమాపక శాఖ కు సూచించారు. ఈ అగ్ని ప్రమాదం తర్వాత, కలెక్టర్ క్రాంతి వల్లూరు కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయాల భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల కార్యాలయాల్లో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా అనేది పరిశీలించాలని ఇలాంటి సంఘటనలు కలెక్టరేట్లో పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్

### -34 దరఖాస్తులు స్వీకరణ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి... సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యల పైన జిల్లా కలెక్టర్ కు వినతులను సమర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించడం లో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు.గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ... సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు ప్రతీ వారం వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు .క్షేత్ర స్థాయిలో అర్జిదారుల సమస్య లు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 34 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ధరణి-16, పెన్షన్ -3, ఉపాధి కోసం- 2 ఇతర సమస్యలు -13 దరఖాస్తులు ఉన్నాయి.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

### - దర్జాగా ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వెంచర్ కు రోడ్డు నిర్మాణ పనులు

### -ఆందోళన వ్యక్తం చేస్తున్న జిన్నారం గ్రామస్తులు




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్ర సమీపంలోని 1002 సర్వే నెంబర్ లో ప్రైవేటు వెంచర్కు చెందిన వ్యక్తులు అక్రమంగా ప్రభుత్వ భూమిలో రోడ్డు వేయడం పై జిన్నారం గ్రామస్తులు కలెక్టర్కు, మండలాధికారులకు ఫిర్యాదులు చేసిన విషయం విధితమే.ఈ మేరకు ఇటీవల జిన్నారంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి దృష్టికి గ్రామస్తులు అక్రమంగా 80 ఫీట్ల రోడ్డు వేస్తున్నారని మరోసారి ఫిర్యాదులు చేయడంతో వెంటనే తాసిల్దార్ బిక్షపతిని రోడ్డు పనులను నిలిపివేయాలని ఆదేశించారు. సమగ్ర విచారణ జరిపి తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కానీ కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ దర్జాగా రోడ్డు పనులను చేపడుతున్న రెవెన్యూ యంత్రాంగం అటువైపుగా చర్యలు తీసుకోకపోవడం పై గ్రామస్తుల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రైవేటు వ్యక్తులకు అధికారులు కొమ్ముకాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆదేశాలను పాటించి రోడ్డు పనులను నిలిపివేసేలా రెవెన్యూ యంత్రాంగం రంగంలోకి దిగాలని స్థానికులు కోరుతున్నారు.



## ఎన్ ఆర్ జి ఎస్ నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్

దుబ్బాక (ఆర్ సి) సూర్య మేజర్ న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి సంవత్సరం పూర్తి అవుతున్నందున విజయోత్సవ సంబరాలలో భాగంగా అక్బర్ పేట భూంపల్లి మండలానికి 70 లక్షల రూపాయలు ఎన్ ఆర్ జి ఎస్ నిధుల ద్వారా మండలంలోని వివిధ గ్రామాలకు సిసి రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్ అంగన్వాడీ బిల్డింగ్ మంజూరు ఇచ్చినందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భూంపల్లి గ్రామానికి 20 లక్షల రూపాయలు, తాళ్లపల్లి గ్రామానికి 20 లక్షల రూపాయలు, ఖాజీపూర్ గ్రామానికి 10 లక్షల రూపాయలు, బేగంపేట గ్రామానికి 5 లక్షల రూపాయలు, వీరారెడ్డిపల్లి గ్రామానికి 5 లక్షల రూపాయలు సీసీ రోడ్లు. డ్రైనేజీకి మంజూరు ఇచ్చినారని తెలిపారు. తాళ్లపల్లి గ్రామానికి అంగన్వాడి బిల్లింగ్ కు 8 లక్షల రూపాయలు, చిట్టాపూర్ స్కూల్ శానిటేషన్ గురించి 2 లక్షల రూపాయలు మొత్తం 70 లక్షల రూపాయలు మంజూరు ఇచ్చినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలుతెలుపుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లనగారి సురేందర్ రెడ్డి, ఉద్దమారి సతీష్ పాల్గొన్నారు.




## డేటా ఎంట్రీ ని పరిశీలించిన

### అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా ప్రారంభమైన డేటా ఎంట్రీ ప్రక్రియను జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సోమవారం పరిశీలించారు.ఈ మేరకు ఆపరేటర్లు నమోదు చేస్తున్న డేటాను తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు.అనుకున్న స్థాయిలో కుటుంబాల సర్వే పూర్తి చేయకపోవడంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.డేటా ఎంట్రీని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, మేనేజర్ నిర్మలారెడ్డి, ఆర్వో నర్సింలు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు,ఏ ఈ కిష్టయ్య పాల్గొన్నారు.

## దుమ్ము,ధూళితో అవస్థలు

### -రోడ్డు నిర్మాణ పనులలో గుత్తేదారు అలసత్వం




బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రం నుంచి బేగంపేటకు వెళ్ళే బీటి రోడ్డు నిర్మాణ పనులను సుమారు 2 కిలోమీటర్ల కంకర పోసి అసంపూర్తిగా వదిలేయడంతో దుమ్ము,ధూళి లేచి వాహనదారులు,పాదచారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. మరోవైపు కళ్ళలో దుమ్ము పడుతూ తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కంకర రోడ్డుపై నీరు చల్లాలని,రోడ్డు నిర్మాణ పనులను గుత్తేదారు త్వరగా చేపట్టి పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. ఫోటో రైటప్:దుమ్ము,ధూళితో ఎదురుగా వస్తున్నా వాహనాలు కనిపించని దృశ్యం..

## చెరువులో చేపల పంపిణీ కార్యక్రమం



రామచంద్రపురం మేజర్ న్యూస్ : అన్ని కులాలకు ఉపాధి పెంపొందించడానికి ఎంతగానో తెలంగాణ ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుంది అని స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పనగేష్ తెలిపారు.అందులో భాగంగా మత్స్య శాఖ అభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన చేపల పంపిణి కార్యక్రమన్నీ స్థానిక కార్పొరేటర్ స్థానిక కాంగ్రెస్ నాయకులూ,స్థానిక మత్స్యకారులతో,ఫిషరీ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సుమారు 38,000 చేప పిల్లలను ఓల్డ్ రామచంద్రపురం రాయసముద్రం చెరువు లో విడుదల చెయ్యడం జరిగింది.వారితో టౌన్ అధ్యక్షులు ఈశ్వర్ కపూర్,నవీన్ గౌడ్,మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్,చిగురు శ్రీను,గాంధీ శ్రీను,నవీన్ గౌడ్,పీటర్,శామ్యూల్ వినయ్,కావలి నగేష్,కావలి శ్రీరాములు,ఎల్వర్తి మల్లేష్,శాంతమ్మ,రంజీ,శ్రీకాంత్,సామ్రాట్,రాజేష్,రమేష్,శ్రీను తదితరులు.

# గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తనిఖీ చేసిన రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి

**- సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ సస్పెన్షన్.**

**- కలెక్టర్ క్రాంతి వల్లూరు కి నివేదిక అందజేసిన అదనపు కలెక్టర్ మాధురి ( రెవిన్యూ).**



కొండాపూర్: మండల పరిధిలో గిర్మాపూర్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేశారు. విషయం తెలుసకున్న కలెక్టర్ గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సమస్యల పై జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు చర్యలు చెప్పటారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సమస్యలపై విచారణ జరపాలని అదనపు కలెక్టర్ మాధురి ని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ మాధురి సోమవారం ఉదయం గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో పలు సమస్యలను అదనపు కలెక్టర్ గుర్తించారు. వంటశాలలో అపరిశుభ్రత, అన్నంలో పురుగులను, వంటశాల చుట్టూ అపరిశుభ్రంగా డ్రైనేజ్ ఉండటాన్ని గుర్తించారు.పాఠశాల సమస్యలపై ప్రిన్సిపల్ పనితీరుపై పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్ వల్లూరు క్రాంతికి అదనపు కలెక్టర్ అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు అందించడం లేదని, పారిశుధ్య లోపం , పాఠశాల సమస్యలు పరిష్కరించడంలో ప్రిన్సిపల్ నిర్లక్ష్య వైఖరి గుర్తించినట్లు తెలిసింది. అదనపు కలెక్టర్ నివేదిక ఆధారంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ ను సస్పెండ్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పూర్తిస్థాయి విచారణ పూర్తయ్యే వరకు ప్రిన్సిపల్ హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం కాకుండా సంక్షేమ వసతి గృహాల వార్డెన్ లు ,సంక్షేమ గురుకులాల ప్రిన్సిపాల్ లు అవసరమైన ముందు జాగ్రత్తగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఎక్స్పైరీ డేట్ అయిపోయిన సరుకులు వాడొద్దని విద్యార్థులు ఆరోగ్యం పై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు .బియ్యంలో తెల్ల పురుగులు వస్తే ఆ బియ్యాన్ని వెనక్కు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రాథమిక పాఠశాలను అకస్మిక తనిఖీలు చేసిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నగల్ గిద్ద మండల పరిధిలోని సక్రు నాయక్ తండలో గల ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆకాస్మిక తనిఖీలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాటశాల లోని క్లాస్ రూమ్ లు మరియు పాఠశాల ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉన్నాయా లేవ అని చూశారు మరియు పాఠశాలలో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు అని మరియు విద్యార్థులకు నాణ్యమైన భోజనం మరియు త్రాగు నీటి సమస్య ఉందా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు తరువాత పాఠశాల ముందు మరియు మరియు చుట్టూ పక్కల పరిసరాలలో పరిశుభ్రంగా లేదని మరియు పాఠశాల పక్కనే పశువుల పేడ ను అక్కడనే వేయడం ఎమ్మెల్యే సంజీవరెడ్డి చూసి విద్యారులకు ఇబ్బందిగా ఉంటుంది అని తాండ పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ కాల్ చేసి వీలైనంత త్వరగా పాఠశాల పరిధిలో శుభ్రంగా చేయాలని బాత్రూం లకు కావలసిన మరమ్మత్తులను చేయించాలని ఆదేశించారు అలాగే పాఠశాలలో వంట చేసే వారికి కూడా వంటశాలను శుభ్రంగా ఉంచాలి అని మరియు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే వారికి చెప్పడం జరిగింది అనంతరం ఉపాధ్యాయులకు మరియు పంచాయతీ కార్యదర్శి కి తండలోని విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు గ్రామ ప్రజలకు పిలిపించి పాఠశాల ఆవరణలో బట్టలను ఉతకడం గానీ పశువులను అక్కడ తీసుకొచ్చి నీటి ట్యాంకు వద్ద వాటిని స్నానం చేయడం గానీ వాటికి నీటిని త్రాగించడం గాని చేయకుడదని వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని వారికి అర్థమయ్యే విధంగా వారికి చెప్పాలని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి నాగల్ గిద్ద మండల ఎంఈఓ కి ఫోన్ కాల్ చేసి తండాలో పాఠశాలను ఒకసారి వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే ఆ సమస్యను పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి తాజా మాజీ ఎంపిటిసి సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మలకంబ్ రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా విద్యార్థుల ఎంపిక



సిద్దిపేట:మేజర్ న్యూస్: మలకంబ్ ప్రాచీన క్రీడ అని దానిని మరింత ముందుకు తీసుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు మండల విద్యాధికారి గౌరీ మోహన్ అన్నారు.సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో సోమవారం ఉమ్మడి మెదక్ జిల్లా మలకంబ్ అండర్ 14,17 బాలురకు సెలక్షన్స్ నిర్వహించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి సభాధ్యక్షతగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గౌరీ మోహన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాచీన క్రీడల్లో ఒకటైన మలకంబ్ మన ప్రాంతంలో కూడా ప్రోత్సహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.చాలా అరుదైన,కఠినమైన క్రీడను ఎంతో చక్కగా నేర్పిస్తున్నారని చిన్నారులు సైతం కఠినమైన ఆసనాలు ఎంతో సులభంగా వేస్తున్నారని అభినందించారు.ప్రతిరోజు సాధన చేస్తే ఏదైనా సాధ్యమని నిరూపించారని రాష్ట్రస్థాయిలో చక్కని ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ పోటీలకు తడకపల్లి ఆవాస విద్యాలయం, రాఘవాపూర్,నారాయణరావుపేట విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.అండర్ 14 బాలురుపి.అవినాష్ జెడ్పిహెచ్ఎస్ రాఘవాపూర్, ఎన్.అరుణ్ తేజ్ ఆవాస విద్యాలయం తడకపల్లి,కె.బాల్య ఆవాస విద్యాలయం,తడకపల్లి,ఎం చరణ్ జెడ్పిహెచ్ఎస్ నారాయణరావుపేట్,సి. హెచ్. చైతన్య ఆవాస విద్యాలయం.తడకపల్లి,పి. రితీష్ జెడ్పిహెచ్ఎస్ రాఘవాపూర్ నుండి ఎంపికయ్యారని.అండర్ 17 బాలురులో బి.అజయ్ జెడ్పిహెచ్ఎస్ రాఘవపూర్,ఏ.భరద్వాజ్ జెడ్పిహెచ్ఎస్ తడకపల్లి,సాత్విక్ జెడ్పిహెచ్ఎస్ ఆవాస విద్యాలయం.తడకపల్లి,నిశాంత్ ఆవాస విద్యాలయం తడకపల్లి,పి.శివకుమార్ జెడ్పిహెచ్ఎస్ రాఘవాపూర్, శ్రీకర్ ఆవాస విద్యాలయం తడకపల్లి నుండి సెలెక్ట్ అయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు కల్వకుర్తి,నాగర్ కర్నూల్లో నవంబర్ 27 నుండి 29 వరకు జరుగుతాయని సెలెక్ట్ అయిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి వెళ్లే విధంగా కృషి చేయాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ మలకంబ దేశీయ క్రీడ,ప్రాచీన క్రీడ మన ప్రాంతంలో ఈ మధ్యనే విస్తరిస్తుందని ఆసనాల ద్వారా మానసిక,శారీరక దృఢత్వం పెం పొందుతుందని తద్వారా ఏ పని చేసినా ఏకాగ్రతతో చేసి మంచి ఫలితాలు సాధించడానికి ఉపకరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు తోట సతీష్,ఏరువా అశోక్,నవీన్,నారాయణరావుపేట పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఎఫెక్ట్... కథనానికి స్పందన..!



సూర్య
www.suryaa.com
23 Nov 2024 - Page 3

కొండాపూర్ మేజర్ న్యూస్:అసైన్మెంట్ భూములు అమ్మడం కొనడం చట్టరీత్యా నేరం అయినప్పటికీ కొండాపూర్ మండల పరిధిలోని మన్సాన్పల్లి రెవెన్యూ గ్రామ శివారులో 189 190 సర్వే నంబర్లలో అసైన్మెంట్ భూమి నీ కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఏదేచ్చగా ఆక్రమించుకొని వెంచర్లోకి వెళ్లేందుకు రోడ్డు వేసుకుంటున్నారు ఇదే కాకుండా ఫామ్ హౌస్ లు ఏర్పాటు చేసుకుంటున్నారు పక్కనే పట్టా భూములను కొనుక్కొని వాటి పక్కన ప్రభుత్వ అసైన్మెంట్ భూములు ఉన్న వాటిని ఆక్రమించుకొని రోడ్డు వే వేసుకుని రియల్ [illegible]

కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని మన్సాన్పల్లి గ్రామ రెవెన్యూ శివారులో 189, 190 సర్వే నంబర్లలో అసైన్మెంట్ భూమి కలదు అసైన్మెంట్ భూమిలో నుండి ప్రైవేట్ వెంచర్లకు వెళ్లే రోడ్డును నెలలకు విరుద్ధంగా వేశారు. 23న సూర్య మేజర్ న్యూస్ లో అసైన్మెంట్ భూమి అన్యాక్రాంతమని శీర్షికను ప్రచురించడం జరిగింది. సూర్య కథనానికి రెవెన్యూ ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్ అసైన్మెంట్ భూమిలోనుండి వెంచర్లకు వెళ్లే రహదారిని ఫెన్సింగ్ వేసి మూసి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, అసైన్మెంట్ భూములు ఎవరు ఆక్రమించిన అమ్మినా కొన్న చట్టరీత్యా నేరం ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మాదారంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాటా శ్రీనివాస్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:అయ్యప్ప నామస్మరణతో మాదారం గ్రామంలోని వీధులన్నీ మార్మోగిపోయాయి. సోమవారం జిన్నారం మండలం మాదారం గ్రామంలో ని కొలన్ అనంత రెడ్డి గార్డెన్స్ లో కొలన్ చంద్రపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాముల కీర్తనలతో మాదారం గ్రామం భక్తి పారవశ్యంలో మునిగి తేలింది. అనంతరం అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, స్థానిక నాయకులు, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఎలక్ట్రికల్ వెహికల్ షోరూమ్ లో లక్కీడ్రా తిసి విన్నర్ ప్రకటించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి






నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని మంగళ పేట్ లో గల ముదిరాజ్ భవన్ పక్కన కొండాపూర్ తాండ ఆప్తులు పవన్ నాయక్ నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్ వెహికల్ షోరూంలో లక్కీ డ్రా ఓపెన్ చేసి విన్నర్ ను ప్రకటించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బి.రాజు ఆకాష్ మాజీ ఎంపిటిసి లు అర్జున్ శ్రీకాంత్ అల్లాబక్షు విష్ణు రాథోడ్ పవన్ రాథోడ్ శీను విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల పెన్షన్ 6000 మంజూరు చేయాలి

## అవసరమైన పరికరాలు అందించాలి




కొండపాక మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ఆరువేయిలకు పెంచి అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పీఆర్డి జిల్లా నాయకులు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు ఎన్పిఆర్డి ఆధ్వర్యంలో నవంబర్ 20 నుండి డిసెంబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్రప్రభుత్వం 2024 జనవరి నుండే పెరిగిన పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి 12 నెలలు గడుస్తున్న పెన్షన్ పెంపు కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కొత్త దరఖాస్తు చేసిన 24.84 లక్షల మందికి ఇప్పటికీ పెన్షన్ మంజూరు కాలేదన్నారు. 2014 రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ జీవో 17ను విడుదల చేసింది దీన్ని వెంటనే రద్దు చేయాలి. 2015 కంటే ముందు ఇచ్చిన సదరం సర్టిఫికెట్స్ లను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రతినెల 5వ తేదీ లోపు పెన్షన్ పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మహిళా శక్తి క్యాంటీన్లలో వికలాంగులకు ఐదు శాతం కేటాయించి విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలయన్స్ కోసము లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని. ఎలాంటి నిబంధన లేకుండా వికలాంగులందరికీ ట్రై సైకిల్స్, చార్జింగ్ మెబైల్స్, బండ్లు, వినికిడి పరికరాలు ఇతర వస్తువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డి నాయకులు తన్నీరు సాయిలు, కొమరవెల్లి నరసింహులు, కోరే శ్రీనివాస్, మైసయ్య, బాలలక్ష్మి, పుష్ప, మల్లికార్జున్, మధు, రాజయ్య, నవీన్, బాబు, కవిత, సత్యమ్మ, రాజు,రాములు, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో హరీష్ రావు



సిద్ధిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట అభివృద్ధికి అడ్డుపడుతున్న కాంగ్రెస్ తో పోరాటానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు.సోమవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దాదాపు వంద మందికి ఇరవై ఐదు లక్షల రూపాయల విలువైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు మాజీమంత్రి,సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు తొమ్మిది వేల ఎనిమిది వందల మందికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశామని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజా ఆరోగ్యం నిర్వీర్యమైందని నేను పోను బిడ్డో సర్కారు దవాఖానకు అనే మాట ప్రజల్లో మళ్ళీ మొదలైందన్నారు.రాష్ట్రం రాకముందు పరిస్థితి ఏవిధంగా ఉండెనో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రస్తుతం అదే పరిస్థితులు చూస్తున్నామన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు,కేసీఆర్ కిట్స్,న్యూట్రిషన్ కిట్లు ఇవ్వడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యం నిర్వీర్యం చేస్తుందన్నారు.ఇరవై నాలుగు కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేస్తే దాన్ని రద్దు చేసి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారని సిద్దిపేట ప్రజల ప్రాణాలు కాపాడటం కోసం తాను మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.సిద్దిపేట ప్రజల ఆరోగ్యం కొరకు వెయ్యి పడకల ఆసుపత్రి మంజూరు చేస్తే పనులు అర్ధంతరంగా ఆపి వేశారని క్యాన్సర్ కిమోథెరపి, రెడీయో థెరపి మంజూరు చేస్తే వాటిని కూడా రద్దు చేశారన్నారు.రెండు వందల కోట్ల రూపాయల రోడ్డు పనులు రద్దు చేసి మంత్రి సీతక్క ములుగుకు తీసుకపోతున్నారని సిద్దిపేటకు మంజూరు అయిన నిధులను రద్దు చేస్తున్నారని వెటర్నరీ కళాశాల రద్దు చేశారని తెలిపారు.కెసిఆర్ హయాంలో తాను సిద్దిపేట జిల్లాకు గోదావరి జలాలు,రైలు,సుడా తీసుకొచ్చి సిద్దిపేటను అగ్రగామిగా నిలుపామని సిద్దిపేటలో గోదావరి జలాలతో ఇక కరువు లేకుండా చేశామన్నారు.అన్ని రంగాల్లో సిద్దిపేట అభివృద్ధి చెందిందని సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులు ఏం మొహం పెట్టుకొని తిరుగుతారని సిద్దిపేట అభివృద్ధికి మోకాళ్ళు అడ్డు పెట్టడమే కాంగ్రెస్ పార్టీ నైజమన్నారు.ఆనాడు ప్రతిపక్షంలో ఉండి మన అభివృద్ధిని చూసి కండ్లలో నిప్పులు పోసుకున్నారని నేడు నిధులకు మోకాళ్ళు అడ్డు పెడుతున్నారన్నారు.కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులకు రెట్టింపు పనులు చేసి ప్రేమ పొందాలి కానీ అభివృద్ధి పనులకు అడ్డుపడి కాదన్నారు.సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకోకుండా రద్దు చేసిన పనులు ఇవ్వకుంటే వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.అసెంబ్లీలో కొట్లాడతానని అవసరమైతే కోర్టుకు వెళ్తానని చెప్పారు.సిద్దిపేట అభివృద్ధి కోసం,ప్రజల కోసం ఏ పోరాటానికైనా తాను సిద్ధమేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వేగం పెంచాలి

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు ను పరిశీలించిన హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : సోమవారం హవేలీ ఘన్పూర్ మండలం లింగసాన్ పల్లి గ్రామంలో,నర్సాపూర్ పట్టణంలోని 5వ వార్డులో ఇందిరమ్మండ్ల సర్వే తీరును కలెక్టర్ రాహుల్ రాజ్ తో హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ సెక్రెటరీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వేగం పెంచాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్ జిల్లా లోని హవేలీ ఘన్పూర్ మండలం లింగ్ సాన్ పల్లి , నర్సాపూర్ పట్టణంలోని 5 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును అడిగి తెలుసుకున్నారు.లింగ్ సాన్ పల్లి గ్రామం, నర్సాపూర్ మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్-05 లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగం పెంచాలని,తెలంగాణలో ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఈపిఆర్ నరసింహులు , ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, తాహసిల్దార్ సింధూ రేణుక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శకు నాలుగు పథకాలు



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు నాలుగు పథకాలు లభించినట్లు పాఠశాల పీడీ బి.కనకారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో షార్ట్ పుట్ విభాగంలో గూడెల్లి నవ్య (బంగారు,వెండి) పథకాలు,కె.ప్రియా,కె.హరిప్రియ(కాంస్యం) పథకాలు సాధించినట్లు కనకారెడ్డి తెలిపారు.ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించడం పట్ల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సంగీత తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి.శిక్షణిచ్చిన పీడి కనకారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడి సేవలు భేష్



కొండాపూర్ మేజర్ న్యూస్మం : మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో పర్యటనలో భాగంగా సోమవారం పోస్ట్ ఆఫీస్ అంగన్వాడి సెంటర్ లలో ట్రైనీ కలెక్టర్లు పర్యటించారు. పాఠశాల స్థితిగతులు అంగన్వాడి సెంటర్ లో పిల్లలతో మాటామంతి సెంటర్లలో అందిస్తున్న సేవల గురించి పిల్లలకు అందిస్తున్న ఆహారం, సెంటర్లలో ఆటపాటలు ఏ విధంగా జరుగుతున్నాయని ఆరా తీశారు. అంగన్వాడి సెంటర్లలో నిర్వహించే కార్యక్రమాలు బాగున్నాయని కితాబ్ ఇచ్చారు. మహిళా సంఘాల ద్వారా లోన్లు తీసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి వారు చేసే పనులను స్వయంగా పరిశీలించారు ఇస్తరాకులు తయారు చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్లు సచిన్ చౌబే దీక్ష నిఖిల్ భరద్వాజ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విమల డాక్టర్ సుకీర్తన ఏఎన్ఎం సుమతి పంచాయతీ కార్యదర్శులు కటకం శ్రీనివాస్ రజిని మంజుల ప్రమీల ప్రసన్న అంగన్వాడి టీచర్లు మంజుల మంగమ్మ వివోలు ఆశాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సరఫర నిలిపివేత

మేజర్ న్యూస్,నంగునూర్: మరమ్మతు పనులలో భాగంగా నంగునూరు మండలము లోని అన్ని గ్రామాలకు మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు సిద్దిపేట పట్టణ ఏడీఈ సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాలమాకుల గ్రామంలోని 132 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్ లో మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉందన్నారు. దీనికోసం నంగునూరు మండలంలోని అన్ని గ్రామాలకు మంగళవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఇందుకు నంగునూరు మండలం లోని ప్రజలు, రైతులు, పరిశ్రమల విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నేడు రాజక్కపేటలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

### మాజీ సర్పంచ్ బిట్ల వెంకటేశ్వర్లు

దుబ్బాక (అర్ సి) సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని రాజక్కపేట గ్రామములో లోభారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నేడు ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని అంబేద్కర్ విగ్రహదాత, రాజకపేట మాజీ సర్పంచ్ బిట్ల వెంకటేశ్వర్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీ రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ మనుచౌదరి పోలీస్ కమిషనర్ అనురాధ అంబేద్కర్ యువజన సంఘం ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మత్స్యకారులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్..!

## -ఉచిత చేపపిల్లల పంపిణీలో నిర్లక్ష్యం -బీఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్

చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : బీద, బడుగు, బలహీనవర్గాల ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటామని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ముదిరాజ్ మత్స్యకారుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తున్నాడని బిఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమవారం మండలంలోని రంగనాయక సాగర్ ప్రాజెక్టు వద్ద విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు ముదిరాజ్ ల గురించి గొప్పలు మాట్లాడిన రేవంత్ రెడ్డి మత్స్యకారులకు జీవనోపాధైన నిండు కుండల్లా కనిపిస్తున్న ప్రాజెక్టు, చేరువుల్లోకి చేప పిల్లలను పంపిణీ చేయడం లేదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గత ప్రభుత్వం కంటే ఎక్కువగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందని చెప్పడం సిగ్గుచేటన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకాలంలో చేపపిల్లలు విడుదల చేసి మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి చేసిందన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యం, మంత్రి హరీష్ రావు నేతృత్వంలో ముదిరాజ్ మత్స్యకారులకు వలలు,రవాణా కోసం ద్విచక్ర వాహనాలు, టీవీఎస్ చాంప్ మోపెడ్లు, లగేజీ ఆటోలు,అలాగే మహిళ సహకార సంఘాలకు రుణాలను సైతం విరివిగా అందించడం జరిగిందన్నారు. నాడు కేసీఆర్ ది చేతల ప్రభుత్వమని, నేడు రేవంత్ రెడ్డిది మాటల ప్రభుత్వమని ఎద్దేవాచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచి ఉపదుంకుడు ఉపన్యాసాలతో ముందుకెళ్తున్న రేవంత్ రెడ్డి అరకొరగా పంపిణీ చేస్తున్న చేప పిల్లలను రాత్రిపూట అన్నపూర్ణ రిజర్వాయర్లో వదలడం వెనుకున్న



మతలబేంటని ప్రశ్నించారు. అన్నపూర్ణ సాగర్ లో ఐదు లక్షలకు పైచిలుకు చేప పిల్లలు పోయాల్సి ఉండగా...కాంట్రాక్టర్లు, అధికారులు కేవలం లక్షా డెబ్బైవేలు చేప పిల్లలు మాత్రమే పోసి లెక్కల్లో మాత్రం 5 లక్షలు వదిలినట్లు చూపించడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ముదిరాజులపై చిత్తశుద్ధి ఉంటే వంద శాతం చేప పిల్లలను పంపిణీ చేసి, ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ముదిరాజులను బిసి-డి నుండి బీసీ-ఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడికాయల వెంకటేశం ముదిరాజ్, ఇట్టబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, కీసరి పాపయ్య ముదిరాజ్, గౌరవేని సుమన్, రాగుల రాజు, కొత్త శంకర్, పడిగే లింగం, పెడతనపల్లి నాగరాజ్, కొత్త బాలరాజ్ ఉన్నారు.

# మడేలేశ్వర స్వామిని దర్శించుకున్న కొమ్మూరి



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల పట్టణంలో మడేలేశ్వర స్వామి నూతన విగ్రహా ప్రతిష్టలో భాగంగా రజకుల కులదైవమైన మడేలేశ్వర స్వామిని సోమవారం జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి దర్శించుకుని అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో చేర్యాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన

## బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్



దుబ్బాక (ఆర్ సి) సూర్య మేజర్ న్యూస్:ఇటీవల దుబ్బాక మున్సిపాలిటీ 17వ వార్డు పరిధిలో పెంటం రమేష్(37) ప్రమాదవశాత్తు నీళ్లలో పడి మృతి చెందారు. దుబ్బాక మండల పరిధిలోని రామక్క పేటలో గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ. మాజీ అధ్యక్షులుదోంతాగౌని శ్రీదర్ గౌడ్. తండ్రి సత్త గౌడ్ 70 బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త అనుముల చెంద్రం తల్లి మంగమ్మ 75 ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక్ గౌడ్. వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. 17వ వార్డు కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లం,పెంటం ఆంజనేయులు,మహేష్,కామోజీ అనురాధ.బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వడ్ల యాదగిరి,సీనియర్ నాయకులు సంఘం స్వామి,చంద్రం,బొడ్డు మహేష్,నిమ్మ అనిల్,ఆనంద్ గౌడ్,కామోజీ అనురాధ తదితరులుఉన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధిపై అవగాహన తప్పనిసరి

## గురుకుల విద్యార్థినీలతో డాక్టర్ ప్రశాంత్రెడ్డి

అందోల్ మేజర్ న్యూస్ : ప్రస్తుత రోజుల్లో మధుమేహ వ్యాధి సర్వసాధారణమైందని, ఈ వ్యాధిపై ప్రతిఒక్కరికి అవగాహనను పెంచుకోవాలని డాక్టర్ ప్రశాంత్రెడ్డి సూచించారు. సోమవారం జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందోలు గురుకుల పాఠశాలలో మధుమేహ వ్యాధిపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయనకు హజరై విద్యార్థీనీలతో పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి ఆకుల రాంబాబు ఆ్యధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్రెడ్డి మాట్లాడుతూ మధుమేహ వ్యాధిని నిర్లక్ష్యం చేయవద్దని, ఆ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థీనీలకు వివరించారు. శారీరక శ్రమ లేకపోవడంతో మధుమేహం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. బరువు తగ్గడం, కళ్లు మసకగా కనబడటం, దాహం ఎక్కవ వేయడం, అధిక మూత్ర విసర్జన చేయడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలన్నారు. ప్రతిరోజు వ్యాయమం చేయాలని, అందులో నడక తప్పనిసరిగా ఉండాలని, యోగా వంటి చేయాలన్నారు. ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారాలను తీసుకోవాలన్నారు. సమయానికి తగినంత నిద్ర పోవడంతో కూడా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చునన్నారు. మూడు




నెలలకోకసారి హెచ్బీఏ1సీ పరీక్షలు చేయించుకోవాలని, దీని ద్వారా శరీరంలోని చక్కర స్థాయిలను తెలుసుకోవచ్చునన్నారు. మధుమేహ చిన్నపిల్లల నుంచి పెద్ద వాళ్లకు వస్తుందన్నారు. ఈ వ్యాధి గురించి మీరు అవగాహనను పెంచుకొని మీ కుటుంబీకులు, బంధువులకు, స్నేహితులకు తెలియజేసి, వారిలో అవగాహనను పెంచాలని ఆయన విద్యార్థీనీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శిలు డాక్టర్ కే. అనంతరెడ్డి, రాంబాబు, జోన్ చైర్మన్ తోట్ల రామకష్ణ, క్లబ్ జోగిపేట అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, కోశాధికారి జి. సంతోష్, సభ్యులు పి. సంతోష్, ఏం. రాజు, పాఠశాల అధ్యాపక బందం పాల్గొన్నారు.

# 6 కోట్లతో మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



అందోల్ మేజర్ న్యూస్ : అందోలు % – % జోగిపేట మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణ పనులకు గాను సోమవారం భూమి పూజను చేశారు. మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణం కోసం తహశీల్దార్ నివాస గృహ స్థలాన్ని ఎంపిక చేశారు. గత మూడు రోజుల క్రితం ఈ స్థలంలో శ్యిథిలావస్థకు చేరిన తహశీల్దార్ భవనాన్ని కూల్చివేసి, నూతన భవన నిర్మాణం కోసం సిద్ధం చేశారు. మున్సిపాలిటీ భవనానికి రూ.6 కోట్ల నిధులను కేటాయించారు. ఈ పనులకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ తిరుపతి, చైర్మన్ మల్లయ్య, రాష్ట్ర మార్ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్రెడ్డి ఆర్వీఎం కన్స్ట్రక్షన్ డైరెక్టర్ సంజీవరెడ్డిలఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్.సురేందర్గౌడ్, రంగ సురేష్, ఆకుల చిట్టిబాబు, డి.శంకర్, నాని నాగరాజ్, హరికృష్ణాగౌడ్, దుర్గేష్, మాజీ కౌన్సిలర్లు పీ.ప్రవీణ్కుమార్, శరత్ బాబు, పిట్ల లక్ష్మణ్, పడిగె సత్యం, రామకృష్ణ, సంతోష్, నాయకులు మధు, రాజశేఖర్, సందీప్గౌడ్, అలీ అబ్బాస్, యాదగిరి, చిన్నా, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ భవనాన్ని అధునిక హంగులతో నాణ్యతగా త్వరితగతిన చేపట్టాలని వారు కొరారు.

# లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండల పరిధిలోని ఓ మైనర్ బాలికపై కొమురవెల్లి కి చెందిన ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడడంతో బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. దూరపు బంధువుల కుటుంబానికి చెందిన బాలికకు ఓ వ్యక్తి మాయమాటలు చెప్పి ఆమెను లైంగికంగా వాడుకున్నట్లు సమాచారం. కాగా నిందితుని కోసం పోలీసులు వేట సాగిస్తున్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం మాదారం గ్రామంలో నీ కొలన్ అనంతరెడ్డి గార్డెన్లో సోమవారం కొలన్ చంద్రపాల్ రెడ్డి నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, స్థానిక నాయకులు, గురుస్వాములు, స్వాములు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



రామాయంపేట మేజర్ న్యుస్ : పంటల ప్రణాళిక రామాయంపేట మండల వ్యాప్తంగా 14,600 వివిధ పంటలు సాగయ్యే అవకాశం ఉంది దీనిలో ముఖ్యంగా 13600 ఎకరాల్లో వరి పం ట మరియు 800 ఎకరాలలో మొక్కజొన్న పంట సాగయ్యే అవకాశం ఉంది అని అంచనా వేయడం జరిగిందని 14600 ఎకరాలకు సరిపడు విత్తనాలలో 4200 క్వింటాళ్ల వరి విత్తనాలు 71 క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలు , సీజన్ కు సరిపడా ఎరువులు విత్తనాలను అందుబాటులో ఉంచడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని 1460 మెట్రిక్ టన్నుల యూరియా 1460 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు 730 మెట్రిక్ టన్నుల పోటాష్ ఎరువులు అవసరం పడతాయని అంచనా వేయడమైనది అని రామయంపేట వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు తెలపడం జరిగింది.

# రికవరీ అయిన చరవాణీలు అందజేత




పాపన్నపేట మేజర్ న్యూస్: ఎక్కడైనా చరవాణి పోయినా, చోరీకి గురైన వెంటనే స్థానిక ఠాణాలో తక్షణం ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇటీవల వివిధ ప్రాంతాలలో చరవాణి లు పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు.సోమవారం వారికి ఠాణాలో మూడు చరవాణీలు అందజేశారు.సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా చరవాణిలు రికవరీ అయినట్లు పేర్కొన్నారు.ఫోన్ పోయినా వెంటనే స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సంగన్న సిబ్బంది దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# తిష్టవేసిన ప్రభుత్వ హస్టల్ సమస్యలు

## డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



గజ్వేల్ మేజర్ న్యూస్ :-జిల్లా వ్యాప్తంగా వున్న ప్రభుత్వ గురుకుల,కెజిబివి, సంక్షేమ హస్టళ్ళు, ఎస్ఎంహెచ్ తదితర హస్టల్ లలో సమస్యలను పరిష్కరించాలని సోమవారం రోజు సిద్దిపేట్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నందు రెవెన్యూ అడిషినల్ కలెక్టర్ కి డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బిసి,మైనారిటీ తదితర పేద వర్గాలకు చెందిన పిల్లలు చదువుకుంటున్న హస్టల్ లో సమస్యలు తిష్టవేసయన్నారు. హస్టల్ లో, విద్యాలయాలలో కనీస సదుపాయాలు కరువై నరకయాతన పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడంతో టిచర్ల,వార్డెన్ , ప్రవెట్ కాంట్రాక్టర్ల లదే ఇష్టారాజ్యాంగా మారడంతో పిల్లలు తమ సమస్యల పరిష్కారానికి రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి కి నెట్టబడుతున్నారు. వాంకిడి గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్,పాము కాటుకు గురవుతున్న పిల్లలు వరస సంఘటనలు చూస్తేఅర్థమవుతుందని అన్నారు. కిటికిలకు దొమతెరలు లేక,బాత్ రూంకు డోర్లు సరిగ్గా లే,ప్రహరి గొడలు లేక పందులు,కుక్కలు,పాములు స్వైరా విహారం చేస్తున్న పరిస్థితి గజ్వేల్ ఎస్టీ హస్టల్ లో నెలకొందని అన్నారు. ఇకనైన ప్రభుత్వం నిర్లక్ష్యం, వివక్షను విడనాడి ప్రభుత్వ హస్టల్ లలో వసతులను మెరుగుపరిచి నాణ్యమైన విద్యాబోధన చెయాలన్నారు.ఇక అహరం లో నాణ్యత కరువైనది. పురుగుల అన్నం,కుళ్ళిపొయిన కూరగాయాలు ఆహర పదార్థాలను అందజెస్తున్నట్లు వరస సంఘటనలు తీరే రుజువైనదన్నారు.ప్రభయత్వ యాంత్రంగం స్పందించి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కొరారు.

# ప్రజావాణికి 60 ఫిర్యాదులు

### ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి ఆర్ ఓ పద్మజరాణి, సంగారెడ్డి ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.
కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమేపరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ కు చేరిన కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితుల ఘోస

## ఆదు కొండంటూ నిర్వాసితుల వినతి పత్రం

### సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానంటూ కలెక్టర్ హామీ



గజ్వేల్ మేజర్ న్యూస్ :-చరవాణిలో మాట్లాడి మీకు న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ మనూ చౌదరి హామీ ఇచ్చారు. కొండపోచమ్మ సాగర్ మామిడ్యాల భూ నిర్వాసితులు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన మాకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని బాధితులు కోరారు. ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించిన తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. గ్రామంలో అనర్హులైన చాలామందికి ప్యాకేజీలు ఇప్పిచ్చారని అర్హులమైన మాకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదని గ్రామంలోని పెద్ద మనుషులు వారికి సంబంధించిన వారికి మాత్రమే ప్యాకేజీలు ఇల్లు ఇప్పిస్తున్నారని అన్నారు. న్యాయబద్ధంగా మేము పోరాడుతున్నామని మాకు కచ్చితంగా రావలసిన ప్యాకేజీలు ప్రభుత్వ మన్నించాలని వేడుకున్నారు. గ్రామం ఖాళీ చేసే సమయంలో అధికారుల మాటలు విని మేము ఖాళీ చేశామని అయినా కూడా మమ్మల్ని ఇప్పుడు గుర్తించడం లేదని అన్నారు. చరవాణిలో జిల్లా కలెక్టర్ హామీ చరవాణిలో జిల్లా కలెక్టర్ ను కొండపోచమ్మ సాగర్ నీర్వాసితులు సంప్రదించగా ఆయన మాట్లాడుతూ మీకు రావాల్సిన న్యాయబద్ధమైన పరిహారం అందిస్తామని దానికోసం కొంత సమయం వేచి ఉండాలని కలెక్టర్ అన్నారని తెలిపారు.

# పోతంశెట్టిపల్లి బిజెపి నూతన బూత్ కమిటీల నియామకం



కొల్చారం మేజర్ న్యూస్: కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి బిజెపి నూతన బూత్ కమిటీలను మండల పార్టీ అద్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్ ఆద్వర్యంలో నియామకం చేయడం జరిగింది, గ్రామ 3 వ బూత్ అధ్యక్షులుగా పాతూరి కృష్ణ గౌడ్ గారిని,కార్యదర్శిగా గాండ్ల ప్రవీణ్ , 4 వ బూత్ అధ్యక్షులుగా సాయిని రాజు ,కార్యదర్శిగా రంగి విజయ్ కుమార్ నియమించడం జరిగింది,వీరితో పాటు బూత్ లో నీ వివిధ ప్రముఖులను,బూత్ సభ్యులను నియమించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని,బిజెపి సీనియర్ నాయకులు నాగరాజు గౌడ్,యువ నాయకులు వడ్ల భాను, చింతకుంట యాదగిరి,సాయిని మహిపాల్,గొల్ల మురళీ యాదవ్,సాయిని రామకృష్ణ,సాయిని వినయ్, పట్నం మహేష్, కడిగే భాస్కర్,బట్ట రాజు,రంగి ఆంజనేయులు,పాతూరి సురేష్ గౌడ్,గడ్డమీది కృష్ణ,పులబోయిన మల్లేశం,గుండు రాజు,మంగలి విజయ్,మంగలి సంజయ్,మంగలి లింగం,చాకలి శివ,చాకలి రాజు,గుండు శ్రీహరి,రంగి ఉపేందర్, కొమ్ముల నర్సగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బి టీ రోడ్ కు శంకుస్థాపన



### పది సంవత్సరంలో చేయని అభివృద్ధి సంవత్సర కాలంలో చేశాం. మైనంపల్లి రోహిత్ రావు. ఏమ్మెల్యే కు మొరపెట్టుకున్నా ముస్లిం మహిళ

రామాయంపేట, మేజర్ న్యూస్: పది సంవత్సరాలలో జరిగని అభివృద్ధి సంవత్సరంలోపు చేపి చూపిస్తున్నామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాపల్లి రోహిత్ అన్నారు. నిజాంపేట మండల పరిధిలోని కాశీంపూర్ తాండా ,చౌకత్ పల్లి గ్రామలలో బిటీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గెలిచి సంవత్సరం గడవకముందే నిధులు ఇచ్చి అనేక సంక్షేమ పథకాలను చేపట్టామన్నారు. ౨ ఎస్సై టార్చర్ పెడుతుండు .. ఎమ్మెల్యేకు మొరపెట్టుకొని మహిళలి నిజాంపేట మండల కేంద్రం చెందిన ముస్లిం మహిళ సమ్రీన్ సుల్తానా భర్త అజీమొద్దిన్ భూ వివాదంలో ఎస్సై తనను లేనిపోని కేసులు బనాయిస్తూ అనేక ఇబ్బందులు పెడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మైనాపల్లి రోహిత్ తో మొరపెట్టుకున్నారు. ఈ విషయంపై స్పందించి తనకు న్యాయం చేయాలని లేదంటే ఆత్మహత్యమే శరణ్యమంటూ కన్నీటి పర్యంతమయ్యారు. స్పందించిన ఎమ్మెల్యే నీకు న్యాయం చేస్తాను అని హామీ ఇవ్వడంతో ఆమె అక్కడి నుండి వెళ్లిపోయింది. ఈ కార్యక్రమంలో అమర్ సేనారెడ్డి, సిద్ధిరాములు, సత్యనారాయణ, రామ్ చందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# సన్న వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్కుల శివా రెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ :-సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. సోమవారం బెజుగామ గ్రామంలో స్థానిక రైతులు మాట్లాడుతూ మా గ్రామంలో రైతులు వడ్లు ఎక్కువగా సాగు చేయడం జరిగిందని సన్న వడ్ల కొనుగోలు కేంద్రం గ్రామంలో ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శివారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ రైతుల సంక్షేమం కోసం పాటుపడుతూ రైతులు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో సన్న వడ్లకు 500 బోనస్ ప్రకటించడం వల్ల రైతులు సన్న వడ్లు సాగు చేయడం జరిగిందని వెంటనే గ్రామంలో ప్రభుత్వం తరఫున కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు.

# తూప్రాన్ పెద్ద చెరువులో చేప పిల్లల పంపిణీ

### మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువులో సోమవారం చేప పిల్లల పంపిన కార్యక్రమానికి గడప దేవేందర్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా హాజరైన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మైండ్ల జ్యోతి కృష్ణ కలిసి చేప పిల్లలను చెరువులోకి వదిలేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందని చేప పిల్లలను పంపిణీ చేయడం వల్ల మత్స్యకారులకు ఉపాధి ఉంటుందని ఆయన పేర్కొన్నారు, తూప్రాన్ మండలంలో అన్ని చెరువులలో చేప పిల్లల పంపిణీ జరుగుతుందని మత్స్యశాఖ గడప దేవేందర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి మాజీ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ భూమిరెడ్డి మెదక్ జిల్లా మత్స్యశాఖ చైర్మన్ రామకృష్ణయ్య వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ , కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నేత మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి , తూప్రాన్ కౌన్సిలర్లు కోడిపాక నారాయణ గుప్తా , భగవాన్ రెడ్డి, శ్రీశైలం గౌడ్ , రవీందర్ రెడ్డి ,రాజు , నాయకులు నర్సోజి, కుమ్మరి రఘుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వరాజ్ నాగరాజ్ గౌడ్, ఉమర్, దుర్గం నగేష్ ,గంగపుత్ర సభ్యులు బిక్షపతి పోచయ్య సత్తయ్య యాదగిరి ధర్మేష్ శంకర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.